ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 271 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 6 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## జాతీయ రాజకీయాల్లో
# తెలుగువారి పాత్ర సన్నగిల్లింది




## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం):** విదేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీ వేదికగా 3 రోజుల పాటు జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల ముగింపు కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విదేశాలకు వెళ్లిన వారికి తెలుగుతో అనుబంధం తగ్గిపోతోందని, నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా తెలుగును తక్కువ చేయొద్దని సూచించారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, నగరాభివృద్ధికి పాటుపడేందుకు తెలుగు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. "రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి... సాంకేతిక నైపుణ్యాన్ని అందించారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఐటీని వేగంగా అభివృద్ధి చేసే ముఖ్యమంత్రిగా నిర్ణయాలు తీసుకోవడంతో ..మిగతా 2లో

## ఏడాదిలో
## 55,143 ఉద్యోగాలు
### ఇది దేశంలోనే రికార్డు: సీఎం రేవంత్ రెడ్డి


2



## సంక్రాంతికి అందుబాటులోకి
# మరో 52 అదనపు రైళ్లు
### దక్షిణ మధ్య రైల్వే

**హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం):** సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు గుడ్‌న్యూస్. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు రైళ్లను నడపనున్నట్లుగా దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. సికింద్రాబాద్, చర్లపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్ల నుంచి కాకినాడ, తిరుపతి, నర్సాపూర్, శ్రీకాకుళం ప్రాంతాలకు ఈ రైళ్లను నడపనున్నట్లుగా దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఆయా ప్రాంతాలకు 6 నుంచి 18వ తేదీ వరకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయని వివరించింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పలు స్పెషల్ రైళ్లను ప్రకటించిన రైల్వే : ఇదిలా ఉండగా, సంక్రాంతి పండుగ రద్దీకి తగ్గట్టుగా ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ద.మ రైల్వే ప్రకటించింది. ఈసారి సంక్రాంతి కోసం ఇప్పటికే 122 స్పెషల్ రైళ్లను సిద్ధం చేసినట్లుగా తెలిపింది. వాటికి అదనంగా మరో 60 రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు కొద్ది రోజుల క్రితమే సీపీఆర్వో (దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి) శ్రీధర్ వెల్లడించారు. వీటితో పాటు మరో 90 పాసింగ్ త్రూ రైళ్లను కూడా నడిపిస్తున్నట్లుగా వివరించారు. సీపీఆర్వో శ్రీధర్ మాట్లాడుతూ గతేడాది 70 స్పెషల్ రైళ్లను నడిపినట్లుగా తెలిపారు. అయితే ఈ సంక్రాంతికి పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని దాదాపు 160 నుంచి 170 రైళ్లను ద.మ ..మిగతా 2లో

## తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్
# నిలువునా మోసం చేసింది: కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ తెలంగాణ రైతులను నిలువునా మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతాంగం ఆ పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు. హైదరాబాద్: కాంగ్రెస్ తెలంగాణ రైతులను నిలువునా మోసం చేసిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతాంగం ఆ పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలిచ్చిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధువుగా.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి రాబందుగా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "ఆనాడు రైతుబంధు కింద రూ.10వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ఏంటి? తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే.. వెంటనే వస్తానని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. రాహుల్ ఎక్కడున్నారు? దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ అన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రం అప్పులపాలైందని ప్రచారం చేస్తున్నారు. బాగోలేనిది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. మీ మానసిక పరిస్థితి. సరిదిద్దాల్సిన స్థానంలో కూర్చొని రాష్ట్రం గురించి తక్కువగా ..మిగతా 2లో

# 'హైడ్రా' దూకుడు మళ్లీ షురూ
### మాదాపూర్‌లో 5 అంతస్తుల భవనం కూల్చివేత



హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం): నగరంలో అక్రమ కట్టడాలపై 'హైడ్రా' దూకుడు కొనసాగుతోంది. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారికి ఆనుకుని అక్రమంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో ఆదివారం హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. గతేడాది ఈ భవన యజమానులకు జీహెచ్‌ఎంసీ నోటీసులిచ్చింది. ఆ తర్వాత హైకోర్టు సైతం ఈ నిర్మాణం అక్రమమని తేల్చింది. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం ఈ భవనాన్ని పరిశీలించారు. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉన్నట్లు గుర్తించారు. జీహెచ్‌ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను సైతం పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆదివారం కూల్చివేత చర్యలు చేపట్టారు. భవనం మెయిన్ రోడ్డు పక్కనే ఉండడంతో విద్యుత్ ..మిగతా 2లో

# మేడ్చల్ జిల్లాలో ఘోర ప్రమాదం
### బైక్‌ను లారీ ఢీకొని ముగ్గురు మృతి




హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం): మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంగా దూసుకొచ్చిన లారీ ముగ్గురిని బలి తీసుకుంది. ఓ కుటుంబం బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొని దంపతులతో సహా కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో వారి కుమారుడు కాళ్లపై నుంచి లారీ వెళ్లడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటన తర్వాత లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు సేకరిస్తున్నారు.

# కుప్పకూలిన కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్
### ముగ్గురు సిబ్బంది మృతి



**హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం):** ఇండియన్ కోస్ట్‌గార్డ్‌కు-ఐసీజీ చెందిన హెలికాప్టర్ ఒకటి గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు సహా ముగ్గురు సిబ్బంది మృతి చెందారు. కోస్ట్‌గార్డ్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఇది కూలిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఐసీజీ అధికారులు ప్రకటించారు. ఈ హెలికాప్టర్ ప్రయాణం మొదలుపెట్టాక సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. ఆ తర్వాత కొద్దిసేపటికే అది కూలిపోయింది. దీనిపై కోస్టు గార్డు ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే ఏఎల్‌హెచ్(అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్) హెలికాప్టర్లలో కీలకమైన రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టింది. గతేడాది కూడా ఈ శ్రేణికి చెందిన హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. డిజైన్ సమస్యలు ఉండటం వల్ల చాలా చోట్ల వీటిని వాడటం లేదు. గతేడాది మార్చి 8న నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురుని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌తో రక్షించారు. ఈ ఘటన తర్వాత ఏఎల్‌హెచ్ హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించింది. అనంతరం కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోయింది. అప్పుడు నాడు సాంకేతిక లోపం తలెత్తడం వల్ల జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన టెక్నికల్ నిపుణుడు పబ్బల్ల అనిల్(29) మృతి చెందారు.



# గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్
### మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : కృత్రిమ మేధ (ఏఐ), ఆధునిక సాంకేతికతలో హైదరాబాద్ గ్లోబల్ హబ్ విస్తరిస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రతిభావంతులైన మానవ వనరులు, అద్భుతమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున కొత్త సంస్థలు సిటీ వైపు ఆసక్తి కనబరుస్తున్నాయని వివరించారు. ఆదివారం ఆయన హైటెక్ సిటీలో డేటా ఎకానమీ నూతన వర్క్ స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. క్వాంటమ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్విన్స్, డేటా బదిలీ రంగాల్లో ఈ సంస్థ గణనీయ పురోగతిని సాధించడం సంతోషంగా ఉందని శ్రీధర్ బాబు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సంస్థ ..మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిని కలిసిన యుఎస్‌లో తెలుగు అసోసియేషన్ ప్రతినిధి శేరి విజయానంద్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీకితేందర్ రెడ్డిని నగరంలోని జూబ్లీహిల్స్ లో గల నందగిరి హిల్స్ లో గల ఆయన స్వగృహంలో యుఎస్‌లో తెలుగు అసోసియేషన్ ప్రతినిధి శేరి విజయానంద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీ జితేందర్ రెడ్డి ని కలిసిన వారిలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీం రెడ్డి,కొఆపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ చక్రగిరివర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.



రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న శేరి విజయానంద్ రెడ్డి



సురేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు గొప్ప వరం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్,జనవరి 5( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం లోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన దేశపగా సురేష్ కి 60 వేల రూపాయలు సి.ఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు అయ్యాయి. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే .ప్రకాష్ గౌడ్ చేతుల మీదగా ఆయన నివాసంలో లబ్ధిదారునికి దేశపాగా సురేష్ కు చెక్కును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి. నిరటి రాజు ముదిరాజ్ లకు నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమం లో అనేగౌని శ్రీధర్ గౌడ్,కుమార్ యాదవ్,కే.దేవేందర్,నజీర్,డి. బిక్షపతి,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడిగా శివారెడ్డి

శంషాబాద్,జనవరి 5( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండల రెడ్డి సేవ సమితి ఉపాధ్యక్షుడిగా రాళ్లగూడ కు చెందిన మాదిరెడ్డి శివారెడ్డి ఎంపికయ్యారు. రెడ్డి సేవా సమితి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఉపాధ్యక్ష పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి ద్వారా సంఘం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా చేసుకున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తానని అన్నారు . సభ్యులందరి సహకారంతో రెడ్డి సేవా కార్యక్రమాలను విస్తరించడానికి కృషి చేస్తానని శివారెడ్డి స్పష్టం చేశారు.




మాదిరెడ్డి శివారెడ్డి

# జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లింది

మొదటి పేజీ తరువాయి...

ఈరోజు ఈ ప్రాంతమంతా అత్యంత ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో అభివృద్ధి జరుగుతోంది. ఈ అభివృద్ధి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా అభివృద్ధిపథం వైపు నడిచేందుకు ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో.. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు. దేశ రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, నందమూరి తారక రామారావు ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించారు. రెండు.. మూడు తరాలకు మధ్య చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లింది. సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ, ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జైపాల్‌రెడ్డి రాణించిన సందర్భాల నుంచి.. చట్టసభల్లో ఎవరైనా తెలుగు వారు మాట్లాడుతారా చూద్దామని ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువాళ్లే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.




## సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి



మహిళలు వేసిన ముగ్గులను తిలకిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్

### ఇలాంటి కార్యక్రమాల్లో నేటి యువత స్వచ్ఛందంగా పాల్గొనాలి
### భావితరాలకు సంస్కృతిపై ఆసక్తిని పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలి
### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజులు

గండిపేట్,జనవరి05(ప్రభాత ఉదయం) మకర సంక్రాంతి వేడుకలు మన సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.సంక్రాంతి వేడుకల్లో వేసే ముగ్గులు అందర్నీ ఆకట్టుకుంటాయని వారు వివరించారు.ఆదివారం సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఓ పత్రిక,ఛానల్ ఆధ్వర్యంలో రాజ్ పుష్ప అట్రియాలో ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు.అనంతరం వారు ముగ్గుల పోటీల్లో సత్తా చాటిన వారికి బహుమతులను బహూకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి,సాంప్రదాయాలను వ్యక్తీకరిస్తాయని అన్నారు.ముగ్గుల పోటీలు అంటే మహిళలు ఆసక్తి కనబరుస్తారని అన్నారు.మహిళలు మన సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన సంక్రాంతి ముత్యాల ముగ్గులు ఎంతగానో బాగున్నాయని అన్నారు.ఇదే విధంగా ముగ్గులను భావితరాలకు వివరిస్తూ వారి చేత వేయిస్తూ మన సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయాలని వివరించారు.యుగాలు మారినా తరాలు మారినా మన సంస్కృతి,సాంప్రదాయాల్లో మార్పులు రాకూడదని,ఈ మేరకు భావితరాలు ఇలాంటి కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నగపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మన్ విజయ్ బాబు,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్,పాపి రెడ్డి,దుద్దు కిరణ్,మాజీ సర్పంచ్ యాదగిరి,కౌన్సిలర్ దుర్గేష్,కౌన్సిలర్ కిరణ్,రాము పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడతారా? వందరోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని సీఎం చెప్పారు. 'ఇది నామాట కాదు.. సోనియాగాంధీ మాట' అని అనాడు చెప్పారు. రైతు భరోసా గురించి రేవంత్‌రెడ్డి చెప్తే నమ్మడం లేదని.. వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇది డిక్లరేషన్ కాదు.. రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అని రైతు భరోసా గురించి ఆనాడు రాహుల్ చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్‌రెడ్డి. హైడ్రా, మూసీ పేరుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అంటే పెట్టుబడులు పెట్టడానికి, అప్పులు ఇవ్వడానికి ఎవరు ముందుకొస్తారు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతాంగానికి సంఘీభావంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సంక్రాంతికి అందుబాటులోకి మరో 52 అదనపు రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అధిక సంఖ్యలో స్పెషల్ ట్రైన్లను నడుపుతున్నట్లుగా వివరించారు.ప్రతీ ఏటా సంక్రాంతికి అధిక సంఖ్యలో రద్దీ ఉంటుంది. ఈ ఏడాది కూడా ప్రయాణికులు రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో రైల్వే అధికారులు అందుకు తగిన చర్యలు చేపడుతు న్నారు. అదనపు రైళ్ల ద్వారా రద్దీని తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు ఉన్న రైళ్లకు బోగీలను పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. కొంతమంది ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ప్రయాణికుల అవసరాన్ని 'క్యాష్' చేసుకుంటున్నారు. టికెట్ల రేట్లను భారీ స్థాయిలో పెంచి డబ్బులు దండుకునే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

విస్తరణకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామ ని హామీ ఇచ్చారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నైపుణ్యం ఉన్న మానవ వనరులను పరిశ్రమకు అందిస్తుందని వెల్లడించారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరా లకు సాఫ్ట్ వేర్ సంస్థలు విస్తరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. స్టార్ట్ అప్ కంపెనీలు, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాలు, డేటా సెంటర్లు పెద్ద ఎత్తున ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము నెలకొల్పే ఏఐ సిటీ అభివృద్ధిలో డేటా ఎకానమీ భాగస్వామి కావాలని కోరారు. వచ్చే ఏడాది చివరి నాటికి హైదరాబాద్ కేంద్రంలో మరో 500 మంది కొత్త ఉద్యోగులను నియమి స్తామని డేటా ఎకానమీ ప్రతినిధులు మంత్రికి వివరిం చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి కోపూరి, జవహర్, రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'హైడ్రా' దూకుడు మళ్లీ షురూ

మొదటి పేజీ తరువాయి...


సరఫరా నిలిపేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మరోవైపు, హైడ్రా' కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమ వారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించా లని నిర్ణయించారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు ప్రజలు తగిన ఆధారాలు, పూర్తి వివరాలతో రావాలని సూచించారు. దీనికి సంబంధించి ఏమైనా సందేహాలుంటే 040 - 29565758, 040 - 29560596 నెంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ఏడాదిలో 55,143 ఉద్యోగాలు

హైదరాబాద్, జనవరి 5 (ప్రభాత ఉదయం): వెనకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్: వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి అత్యధికంగా ఐఏఎస్‌లు వస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. బిహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. దీన్ని ఆర్థిక సాయంగా కాకుండా ప్రోత్సాహకంగా భావించాలన్నారు. వీరంతా సివిల్స్‌లో విజయం సాధించి తెలంగాణకే రావాలని ఆకాంక్షించారు. "తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉ ద్యోగాలు ఇవ్వలేదు.

# ప్రారంభానికి సిద్ధమైన ఆరంఘర్-జూ పార్క్ ఫ్లై ఓవర్

### నేడు ఆరాంఘర్ నుండి జూపార్క్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ ను ప్రారంభించనున్న సీఎం
### మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అభివృద్ధికి రూ.7032 కోట్లతో పరిపాలన అనుమతి
### కేబిఆర్ చుట్టూ అండర్ పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణాలకు శ్రీకారం
### హైదరాబాద్‌లో అందుబాటులోకి రానున్న మరో అద్భుతమైన ఫ్లై ఓవర్



హైదరాబాద్, జనవరి05,(ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన ఫ్లైఓవర్లు ఒక్కొక్కటీ అందుబాటులోకి వస్తున్నాయి. ఎస్.ఆర్.డి.పి ద్వారా 42 పనులలో ఇప్పటి వరకు 36 పనులు పూర్తయ్యాయి. జూపార్కు నుండి ఆరాంఘర్ వరకు చేపట్టిన ఆరు లేన్ల అతిపెద్ద ఫ్లైఓవర్‌గా అందుబాటులోకి రానున్నది. ఈ ఫ్లై ఓవర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం (జనవరి6)న ప్రారంభించ నున్నారు. నగరంలో పివి నరసింహారావు ఫ్లైఓవర్ తర్వాత రెండో ఫ్లై ఓవర్ గా నిలుస్తోంది. 23వ ఫ్లై ఓవర్ అందుబాటులోకి రానున్నది. రూ.736 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 4 కిలోమీటర్ల పై బడిన పొడవు గల 6 లేన్ల ఫ్లై ఓవర్‌ను చేపట్టారు. ప్రధాన ఫ్లైఓవర్ పనులు పూర్తి అయ్యినందున ముఖ్యమంత్రి జనవరి 6 సోమవారం ప్రారంభించనున్నా రు. ఇంతకు ముందు బైరమల్ గూడ సెకండ్ లెవెల్ ఫ్లైఓవర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించిన విషయం తెలి సిందే.సికింద్రాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లా, హుజురా బాద్, భువనగిరి, మేడ్చల్, మల్కాజ్ గిరి వాసులకు శంషాబాద్ విమానాశ్రయానికి వరకు అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు సిగ్నల్ ఫ్రీ రవాణాకు వెసులుబాటు కలదు.ఉప్పల్ నుండి నాగోల్, కామినేని, ఎల్‌బి నగర్ జంక్షన్, బైరమల్ గూడ, (ఓవైసీ జంక్షన్) అబ్దుల్ కలాం ఫ్లైఓవర్, చాంద్రాయణ గుట్ట ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అంతరాయం లేకుండా వేగంగా నిర్దేశించిన సమయంలో చేరవలసిన గమ్యస్థానానికి చేరుకోవడంతో పాటు తక్కువ ఇంధన వాడకం, కాలుష్య రహితంగా వెళ్లేందుకు వాహనదారులకు ఎంతగానో ఉ పయోగపడుతుంది.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఇమేజ్ ను మరింత పెంచేందుకు ఫ్లై ఓవర్లు దోహద పడతా యని చెప్పవచ్చు.అంతేకాకుండా ఇమ్లిబన్ బస్ స్టేషన్ నుండే ఆర్టీసీ బస్సులతో పాటు ప్రవేటు బస్సులు ఇతర వాహనాలు రోజుకు 1700 నుండి 2000 వరకు రోజు ఇతర ప్రాంతాలకు వెళుతుంటాయి. ఆరాంఘర్ నుండి జూ పార్కు వరకు ట్రాఫిక్ సమస్య లేకుండా నేరుగా వెళ్లేందుకు ఆరు లేన్ల అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్‌లో పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లై ఓవర్ 4 లైన్ల ఫ్లైఓవర్ కాగా ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ఆరు లైన్లతో 4 కిలోమీటర్ల పైగా పొడవుతో చేపట్టగా ఎస్‌ఆర్‌డిపి ద్వారా చేపట్టిన అతిపెద్ద ఫ్లై ఓవర్‌గా నిలుస్తుంది.ఈ నేపథ్యంలోనే ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రధాన ఫ్లై ఓవర్‌ను ప్రారంభించడంతో వాహన దారు లకు ఇబ్బందులు తొలగి పోనున్నాయి.ఈ ఫ్లైఓవర్ కు సంబంధించిన మిగతా పనులు ఇరువైపులా ర్యాంపులు, సర్వీస్ రోడ్డు వచ్చే మార్చి, 2025 వరకు పూర్తి చేసేం దుకు అవసరమైన మేరకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎస్.ఆర్.డి.పి పనులు యుద్ధ ప్రాతిప దికన మొత్తం పనులు డిసెంబర్, 2025 వరకు పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన 42 పనులలో 22 ఫ్లై ఓవర్లు, 5 అండర్ పాస్ లు, 6 ఆర్ ఓ బి లు మరో మూడు వివిధ రకాల పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.

ప్రజాపాలన-ప్రజా ప్రభుత్వంలో హైదరబాద్ ఇమేజ్ ను అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి గావించే నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హైద్రాబాద్ లో వ్యూహాత్మక పథకాలను ఒకే గొడుగు క్రిందికి తెచ్చి సమగ్ర ప్రగతి చేసేందుంకు హెచ్ సిటి (హైదరాబాద్ సిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ట్రాన్స్పరెన్సీ ఇన్నోవేటివ్) ద్వారా 7032 కోట్లు రూపాయలతో 38 పనులను చేపట్టేందుకు పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగింది.ఇట్టి నిధులతో సుమారు 38 పనులైనా ఫ్లై ఓవర్లు, ఉండర్ పాస్ లు అర్ ఓబిలు చేపట్టనున్నారు ఇట్టి పనులను యుద్ధ ప్రాతిపది కన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారు లను ఆదేశించారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉ న్న కే బి అర్ పార్కు నలు దిక్కుల 4 జంక్షన్ లా వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లేందుకు ప్రతి జంక్షన్ వద్ద ఒక అండర్ పాస్ తో కలిసి ఫ్లై ఓవర్ మొత్తం 4 ఫ్లై ఓవర్ లు. మరో 4 అండర్ పాసులు నిర్మాణాలు పూర్తయితే హైదరాబాద్ రూపు లేఖలు మారి పోయే అవకాశం ఉంటుంది అందుకు ప్రజా ప్రభుత్వంలో పెద్ద పేట్ వేసి సంవత్సరం లోపు పూర్తి చేసేందుకు టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తి చేసి పనులను కూడా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

**హెచ్ సిటి ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులు:**

ఖైరతాబాద్ జోన్:
1. ప్యాకేజీ I: కేబీఆర్‌పార్కు వద్ద ఆరు జంక్షన్లలో గ్రేడ్ సపరేటర్, అండర్ పాస్ నిర్మాణం
ఎ) కేబీఆర్ పార్కు ముఖ ద్వారా జంక్షన్
బి) జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ జంక్షన్
2. ప్యాకేజీ II:
కేబీఆర్‌పార్కు వద్ద ఆరు జంక్షన్లలో గ్రేడ్ సపరేటర్, అండర్ పాస్ నిర్మాణం.
సి) రోడ్ నెం.45 జంక్షన్
డి) ఫిలిం నగర్ జంక్షన్
ఇ) అగ్రసెన్‌జంక్షన్
ఎఫ్) క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్
3. రేతిబౌలి జంక్షన్ నుండి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం
4. ప్యాకేజీ III:
ఎ) జూబ్లీహిల్స్ ఎన్.ఎఫ్.సి జంక్షన్ వద్ద ఫస్ట్ లెవల్ వన్ వే ఫ్లైఓవర్ నిర్మాణం
బి) టివి9 జంక్షన్ వద్ద 3 లేన్ యుని డైరెక్షనల్‌అండర్ పాస్ నిర్మాణం.
5. విరించి హాస్పిటల్ జంక్షన్ నుండి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు 100 ఫీట్లు, 120 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
శేరిలింగంపల్లి జోన్:
6. ప్యాకేజీ IV: ట్రీ జంక్షన్ వద్ద మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం
ఎ) ఖాజా గూడ జంక్షన్
బి) ఐఐఐటి జంక్షన్
సి) విప్రో జంక్షన్
7. మియాపూర్ ఎక్స్ రోడ్ నుండి ఆల్విన్ క్రాస్ రోడ్ వరకు 3 లేన్ల బై డైరెక్షన్ ఫ్లైఓవర్‌తో పాటు లింగంపల్లి నుండి గచ్చిబౌలి వైపు 3 లేన్ల అండర్ పాస్ నిర్మాణం.
8.శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఆర్.ఓ.బి నిర్మాణం.
9. అమీన్ పూర్ వద్ద 150 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
10. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆఫీస్ నుండి గచ్చిబౌల్ జంక్షన్ వరకు 215 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
11. అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ వరకు 150 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
కూకట్ పల్లి జోన్:
12. అమీర్ పేట్ వద్ద 3 లేన్ల ఎల్.హెచ్.ఎస్ ఫ్లైఓవర్, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ఆర్.హెచ్.ఎస్ ఫ్లైఓవర్ నిర్మాణం
13. పైప్ లైన్ వద్ద 4 లేన్ల స్టీల్ బ్రిడ్జి నిర్మాణం.
సికింద్రాబాద్ జోన్:
14. రసూల్ పుర వద్ద 4 లేన్ల ఫ్లైఓవర్ డిపాజిట్ వర్క్స్
15. పాటిగడ్డ వద్ద ఆర్.ఓ.బి నిర్మాణం డిపాజిట్ వర్క్స్
16. ఆర్.కె పురం వద్ద ఆర్.ఓ.బి నిర్మాణం డిపాజిట్ వర్క్స్
17. ఆర్.కె పురం వద్ద ఆర్.యు.బి నిర్మాణం డిపాజిట్ వర్క్స్
18. చిల్కల్ గూడ ఆర్.యు.బి డిపాజిట్ వర్క్స్
19. ఏ.ఓ.సి సెంటర్ వద్ద ప్రత్యామ్నయ రోడ్డు నిర్మాణం
ఎల్బీనగర్ జోన్:
20. టి.కె.ఆర్ కాలేజ్ జంక్షన్ నుండి గాయత్రి నగర్ జంక్షన్ మీదుగా మంద మల్లమ్మ జంక్షన్ వరకు 3 లేన్ల యుని డైరెక్షనల్‌ఫ్లైఓవర్ నిర్మాణం.
చార్మినార్ జోన్:
21 ప్యాకేజీ V:
ఎ) ఓవైసీ ఫ్లైఓవర్ సంతోషన్ నగర్ వైపు ఎడమ వైపు డౌన్ ర్యాంప్ నిర్మాణం
బి) హఫీజ్ బాబా నగర్ జంక్షన్ నుండి బాలాపూర్ చర్చ్ రోడ్ జంక్షన్ వరకు 6 లేన్ల బై డైరెక్షనల్‌గ్రేడ్ సపరేటర్ నిర్మాణం.
సి) బండ్లగూడ నుండి ఎర్రకుంటక్రాస్ రోడ్ జంక్షన్ వరకు 6 లన్లబై డైరెక్షనల్‌ఫ్లైఓవర్ నిర్మాణం.
22. మైలార్ దేవ్ పల్లి జంక్షన్ నుండి కాటేదాన్ జంక్షన్ వరకు 6 లేన్ల బై డైరెక్షనల్‌గ్రేడ్ సపరేటర్
23. ఆరాంఘర్ జంక్షన్ వద్ద రెండు లేన్లఆర్.యు.బి నిర్మాణం.
24. ప్యాకేజీ:VI
ఎ) ఆజీంహోటల్ నుండి చర్చ్ గేట్ వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
బి) చాంద్రాయణ గుట్ట ఎక్స్ రోడ్ నుండి చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ మీదుగా బార్కాస్ వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
సి) లక్కీ స్టార్ హెూటల్ నుండి హఫీజ్ బాబా నగర్ మీదుగా చార్మినార్ జోనల్ ఆఫీస్ వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
డి) తులసీ నగర్ నుండి గౌస్ నగర్ వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు
25. ప్యాకేజీ: VII
ఎ) బెంగళూరు రహదారి నుండి శాస్త్రీ పురం జంక్షన్ వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ
బి) శాస్త్రీపురం జంక్షన్ నుండి ఇంజన్ బౌలి వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు

